# శ్రమతో సేవ - సేవతో కైవల్యం


వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్      ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

శ్రీ సుబ్బరామయ్య సార్ జీవిత విధానం ద్వారా బోధించిన "శ్రమతో సేవ - సేవతో కైవల్యం" ను అనుసరించి మా జన్మలు ధన్యం గావించుటకు ఈ మాసపత్రికను ప్రారంభిస్తున్నాము. శ్రీ సుబ్బరామయ్య సార్ మనకందించిన అనుభవాలను, సాంగత్య స్మృతులను, సార్ ఆచరించి బోధించిన అమూల్య విషయాలను స్మరించుకొనుటకు, మహాత్ములు బోధించిన సత్సంగ, సద్గ్రంధ పఠనలకు ప్రేరణగా ఈ మా చిన్న సేవ.

గమనిక : ఎవరైనా ఈ మాగజైన్ లో తమ వ్యాసాలను, అనుభవాలను పంచుకోదలిచినవారు saimaster.sevatrust@gmail.com కు e-mail చేయగలరు

సంపుటి : 07
సంచిక : 6

## నేపథ్యం:
## పశ్చాత్తాపం - ప్రార్థన - అనుగ్రహం

కార్తిక పౌర్ణమి
నవంబర్ 27, 2023

| | |
|---|---|
| పూజ్యశ్రీ సుబ్బరామయ్య సార్ ప్రవచనం | శ్రీ సార్ ఈ సత్సంగంలో మాష్టారు ఇష్టాయిష్టాలను జయిస్తూ మనోనిగ్రహము - గురు అనుగ్రహము కలగటానికి ఎలా సాధన చేసారో - మనము ఎలా నడచు కొని గురు కృప పొందాలో వివరిస్తున్నారు. |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి

ఏక ఏవ పరో బంధు: విషమే సముపస్థితే |
గురో: పరమ ధర్మాత్మ తస్మై శ్రీ గురవే నమః ||

## విషయ సూచిక


| # | విషయం | పేజీ నెంబర్ |
|---|---|---|
| 1 | సంపాదకీయం | 4 |
| 2 | భక్తుల అనుభవాలు | 14 |
| 3 | సార్ సత్సంగం ( డైరీ విషయాలు) | 25 |
| 4 | శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు | 30 |
| 5 | సార్ సత్సంగం | 28 |



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దర్గాస్వామి





సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సంపాదకీయం

ఓం శ్రీ సాయిరాం


నైతిక పరివర్తన (Moral Transformation) ఆశించి భగవంతుడు, ఆయన ప్రతిరూపాలైన మహాత్ములు మనల్ని కాపాడతారని, అందుకు కృతజ్ఞతగా మనం సత్యం ధర్మం పాటించాలని, అందులో భాగంగా మొక్కులు చెల్లించి తీరాలని గత నెలలో "శిక్ష-శిక్షణ" శీర్షికన చెప్పుకున్నాం. ఇదే నిజమైతే మరి భగవంతునికి మొక్కిన వెంటనే అందరి కష్టాలు పోవేమి?, అందర్నీ అన్నిసార్లు రక్షించడేమి? అన్న ప్రశ్న వస్తుంది. మనం ప్రస్తుతం అనుభవిస్తున్న కష్టాలకు కారణం మనం గతంలో చేసిన చెడ్డ కర్మలే కదా. కానీ అందరి కర్మలూ, వాటి బరువులూ ఒకేలా ఉండవు గనుక అందరికీ కోరిన వెంటనే ఫలితం కనపడదు. కొన్నిసార్లు మన కర్మ బలీయంగా ఉన్నప్పుడు, స్వామి రక్షణ అందిస్తూనే కొన్ని ఆటుపోట్లకు గురి అవ్వనిస్తారు. ఇందుకు ఒక ఉదాహరణగా ఈ youtube లింక్ లో శ్రీ సత్యసాయిబాబా గారి భక్తులైన సురేంద్రనాథ్ గారు 'వారి కుటుంబానికి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తస్వామి

రాబోయే కష్టకాలం గురించి, ఆ సమయంలో వారు ఆయనకి ఎలా దూరమయ్యేది ముందుగానే హెచ్చరించి, ఆ గడ్డు కాలంలో అదృశ్యంగా కాపాడుతూ సరైన సమయంలో తిరిగి తన చెంతకు ఎలా చేర్చుకున్నారో' వివరించినది చూడవచ్చు.


మనం కష్టనష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు మన భావన ఎలా ఉండాలో శ్రీ థామస్ రెడ్డి గారు రచించిన 'ఆచార్య అమృత లేఖావళి' గ్రంథంలో శ్రీ మాష్టరు గారు "కష్టసుఖాలు జీవితానికి సహజం. రామునికి కృష్ణునికి గూడ ఆ రెండూ తప్పవు. ఆత్మజ్ఞానం కలిగితే గాని నిశ్చలమైన ఆనందం సాధ్యం కాదు. కష్టాలు తీరే వరకు ఇష్టమైన వంటకం ఒకటి బాబాకు విడిచిపెట్టి ఆయన చరిత్ర నిత్యమూ పారాయణ చేసుకుంటూ, అన్నంలో మొదటి ముద్ద బాబా కని వాకిట్లో విడచి మిగిలినది ఆయన ప్రసాదమని తలచి తింటూండు. సర్దుకుంటాయి. ప్రశ్నలు చెప్పే వెధవల వద్దకు ఎప్పుడూ వెళ్ళవద్దు. అన్నీ సకాలంలో ఆ సాయి చక్క దిద్ద గలరు" అని చెప్తారు. అలాగే శ్రీ సార్ అవధూత లీల 255 పేజీలో మనకి కష్టాలు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

వచ్చినప్పుడు ఎలా ధైర్యంగా, సహనంగా ఎదుర్కోవాలో స్వామివారి భక్తులలో ఒకరైన వల్లపురెడ్డి ఆదినారాయణరెడ్డి గారి అనుభవం వివరిస్తూ "కర్మ ఫలం బలంగా ప్రవహించే నదీ ప్రవాహము వంటిది. తొందరపడి ప్రవర్తిస్తే కొట్టుకుపోయి ప్రాణాలు పోగొట్టుకుంటాము. ఓర్పు కలిగి నిరంతర నామస్మరణ ద్వారా కర్మ ఫలితం కాలప్రవాహంలో కొట్టుకుపోయే వరకు, చెడ్డ కర్మ యొక్క ప్రవాహబలం తగ్గేవరకు ఓర్పుగా ఉంటే సులభంగా సంసారం అనే నదిని దాటగలమని" సూచించారు.


మనం మహాత్ముల చరిత్రలు తరచి చూస్తే సాయి, స్వామి అంతటి వారికే కష్టాలు తప్పలేదు. శ్రీ మాస్టర్ గారు, శ్రీ సుబ్బరామయ్య సార్ సైతం ఎన్ని కష్టనష్టాలకు గురి అయ్యారో మనందరికీ తెలిసిన విషయమే. శ్రీ మాస్టర్ గారు విద్యానగర్ వదిలి ఒంగోలు వెళ్ళినప్పుడు సరైన ఉద్యోగం లేదు, ఇల్లు లేదు, మరుపూటకి ఆహారం లేదు. అయినా 'ఎట్లా జరుగుతుందో' అనే ఆలోచన (లేశమైనా బాధ) కూడా రానీకుండా ఎంతో తృప్తి - కృతజ్ఞత తో పూర్తిగా సాయిధ్యాసలో నిమగ్నమై 'సాయిసన్నిధి', 'సాయినాథ


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి


ప్రబోధామృతం' మొదలైన అమృత భాండాగారాలను అందించారు. సద్గురువు (సాయినాథుని) కి సంపూర్ణ శరణాగతి చేసాక వారి దివ్య చింతనలో రుచి మరిగితే సద్గురువు సర్వ బాధ్యతలూ ఏకైక రక్షకుడుగా ఎలా వ్యవహరిస్తారో తెలిపారు. అట్లే శ్రీ సుబ్బరామయ్య సార్ 1985 నుండి 1999 వరకు శ్రీ వెంకయ్య స్వామి వారి మందిరం వెనుక చిన్న రేకుల ఇంటిలో నివసిస్తూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. స్వామివారి స్థలంలో ఉంటున్నారని ఎందరో చేసిన ఆక్షేపణలను లెక్క చేయక స్వామి ఆజ్ఞానుసారం కుటుంబ సభ్యులతో కలసి అక్కడే జీవిస్తూ, ఆ చిన్న రేకుల ఇంటిలోనే స్వామిని దర్శించ వచ్చిన భక్తుల సంచులను, చెప్పులను సైతం భద్రపరుచు కోనిస్తూ స్వామి సేవలో ఉన్నారు. ఆయన ధర్మపత్ని శేషమ్మ (అమ్మగారు) సైతం తనను మందిరం బావిలోని నీటిని తోడుకోవడానికి ఆశ్రమంలో కొందరు అడ్డు పడినప్పుడు, ముళ్ళు, రాళ్లతో నిండిన బాటలో నడచి వెళ్లి కోనేటి నీరు మోసుకువచ్చారే గాని స్వామి సన్నిధి వదులుకోవటానికి సిద్ధపడలేదు. శ్రీ సార్ సత్యానికి, ధర్మానికి కట్టుబడి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

ఆశ్రమ అధికారుల అన్యాయాల్ని ఎదిరించినప్పుడు కొంతమంది చంపుతామని బెదిరించినప్పుడు కూడా ఏమాత్రం చలించక స్వామి సేవలో, భక్తుల సేవలో నిమగ్నమవుతూ శ్రీ మాస్టర్ గారి పంథా అనుసరిస్తూ 'శ్రీ స్వామి సన్నిధి', 'అవధూత బోధామృతం', 'స్వామి సమాధి అనంతరం జరిగిన దివ్య లీలలు వివరించే 9 చిన్న పుస్తకాలు', 'గురుస్తుతి', 'నాకు తెలిసిన మాస్టారు', మొదలైన ఎన్నో అమృత తుల్యమైన గ్రంథాలను మనకి అందించారు. ఇట్టి శరణాగతి కి శ్రీ స్వామి సార్ సర్వ భాధ్యతలు ఎలా వహించారో 'గురు స్తుతి' అనే పుస్తకంలో చూడవచ్చు.


ఈ మహాత్ముల చరిత్రలలో ఇంకో విషయం కూడా గమనించవచ్చు. తప్పనిసరి కర్మలు అనుభవించాల్సి వచ్చినప్పుడు ఆ బాధలు మెల్లిగా ఎక్కువ కాలం అనుభవించే బదులు, ఆ బాధలను కోరి ఎక్కువగా చేసుకుని తక్కువ కాలంలో అనుభవించేయటం. ఉదాహరణకు ఒకసారి శ్రీ మాస్టర్ గారి నోరు పూసి ఎంతో బాధ పెడుతున్నప్పుడు ఎన్ని మందులు వాడినా తగ్గకపోయేసరికి, ఆ కర్మ తొందరగా అనుభవించేస్తే మంచిది అని తలచి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

బాగా మండుతున్న ఆవకాయ కారం నోటి నిండా పోసుకొని ఆ మంటకి కళ్ళ వెంబడి నీళ్లు కారుతున్నా, బలవంతంగా ఆ బాధ భరించి కర్మను అనుభవించారు. నిజంగానే మరు రోజు నుండి నోటి పూత బాధ లేకుండా పోయింది. శ్రీ వెంకయ్య స్వామి వారు కూడా తమ శరీర రుగ్మతులకు మందు తీసుకోకుండా అనుభవించడం, "నొప్పి ఎంత అనుభవిస్తే అంత మంచిదయ్యా" అనడానికి కారణం ఇదే కావచ్చు. శ్రీ మాష్టారు బోధామృతం లో "ప్రదక్షిణాలు, పొర్లు దండాలు, చన్నీటి స్నానాలు, ఉపవాసాలు మొ || సాధనలు కూడా ఈ రీతి కర్మ క్షాళనకు, ప్రారబ్ధ క్షయానికి సాధనాలు" గా చెబుతారు.


శ్రీ సార్ చరిత్రలో మరో కోణం కూడా మనకి మార్గదర్శనం ఇస్తుంది. తమకు రుగ్మతలు కలిగినపుడు శ్రీ సార్ ఆత్మవిమర్శ చేసుకుంటూ నిష్పక్షపాతంగా తన తప్పులు గుర్తించి, తగిన శిక్ష తనకు తాను విధించుకుంటూ ప్రాయశ్చిత్తం చేసుకోవటం కనిపిస్తుంది. ఉదాహరణకు ఒకసారి జిహ్వాచాపల్యంతో స్వామివారి ఆజ్ఞ తప్పినప్పుడు '24 గంటలపాటు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఆహారం నీరు లేకుండా అనాధ వలె శ్రీ స్వామి సన్నిధిలో ఉండే శిక్ష విధించుకుని' ఆ రుగ్మతలను తొలగించుకున్నారు. శ్రీ సార్ లాగా మనం కూడా ఆత్మవిమర్శ చేసుకోగలిగితే (లేదా) మన తప్పు ఏమిటో తెలుపమని స్వామికి మొరపెట్టుకుని ఆయన వాణి వినగలిగితే, మన ప్రస్తుత కష్టాలకు కారణం మన కర్మలే అని తెలుసుకుని పశ్చాత్తాపంతో తగిన ప్రాయశ్చిత్తం కోరి ప్రాయశ్చిత్తం విధించుకోవచ్చు.

ఇక అలా చేయలేని వారు, ప్రాయశ్చిత్తాలు విధించుకోలేని వారి కోసం - స్వామి నామస్మరణ, భజన, ప్రదక్షిణ, పారాయణలే మార్గం అని మనం స్వామి చరిత్రలో చూడవచ్చు. ఉదాహరణకు అవధూత లీల 114 పేజీలో తిరుపతి జానకి రామయ్య కుమార్తె రమణమ్మ వచ్చి "స్వామీ! మీరు ఏ శిక్ష వేసినా పడతాను. నేను మాత్రం మిమ్ములను వదిలి వెనక్కు పోలేను" అని ఏడ్చినప్పుడు "అయ్యో ఈమె శిక్షలో ఉంటుందట, ఎట్లాగయ్యా, సరే నలుగురు మనుషులను తీసుకుపోయి ఆంజనేయస్వామి దేవాలయంలో

భజన చేసుకుని తెల్లవారి అమ్మ దగ్గరకు రమ్మని" సెలవిచ్చారు. ఆమె అలానే చేసి శ్రీ స్వామివారి ఆశీస్సులు పొంది వెళ్ళింది.

అలానే పరిస్థితులు అనుకూలించకున్నా పట్టుదలతో దీక్షగా ప్రదక్షిణలు, పారాయణలు చేసి స్వామిని మెప్పించి ఆయన అనుగ్రహంతో కష్టాలు తొలగించుకున్న వారు ఎందరో ఉన్నారు. ఇందుకు నెల్లూరు గాంధీనగర్ నివాసి ఐతా నారాయణ గారి అనుభవము, ఇంకా రాగల కండ్రిక గ్రామం, కార్వేటినగరం మండలం, చిత్తూరు జిల్లాలోని అత్తిమాన్ జేరి ఎల్లమ్మ గారి అద్భుత గాధలు మంచి ఉదాహరణలుగా నిలుస్తాయి.


1) 1992లో ఐతా నారాయణ గారి భార్య అనారోగ్యానికి గురై శరీరంలో మంటలు, బొత్తిగా నడవలేని నిస్సహాయ స్థితిలో ఉన్నప్పుడు ఆమెను తీసుకుని గొలగమూడి వచ్చారు. బొత్తిగా నడవలేని ఆమెను పసిబిడ్డను ఎత్తుకున్నట్లు చేతుల మీద ఎత్తుకొని ఆయన మందిరానికి ప్రదక్షిణలు చేయిస్తుండేవారు. కొన్నిసార్లు ఆమె బదులు ఆయనే ప్రదక్షిణలు చేసేవారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

గొలగమూడిలో వీలైనన్ని రోజులు ఉండి స్వామి సేవ చేయడం, ఆమె ఇంటికి దూరమైతే వెళ్ళిపోవడం, మళ్ళీ తిరిగి గొలగమూడి రావటం - ఇట్లా ఒక సంవత్సరకాలం మొండిగా స్వామి కరుణకై దీక్షగా సేవ చేసి స్వామిని మెప్పించి స్వస్థత పొందారు (వివరాలకు అవధూత లీల 280 పేజీ).


2) అత్తిమాన్ జేరి ఎల్లమ్మ గారి కుమారుడు వెంకటేష్ కు 13 సంవత్సరాల వయసులో జ్వరము, తలనొప్పి, వాంతితో మొదలై, కాళ్లు స్వాధీనంలో లేకుండా పట్టుకు పోయినట్లు అయిపోయాయి. ఆత్మహత్య చేసుకోవాలనుకున్న స్థితి నుంచి ఆమె కుమారుడిని తీసుకుని గొలగమూడి వచ్చి రెండు సంవత్సరాలు పైగా ఈ పుణ్యభూమి లోనే మరణిస్తానని తీవ్ర పట్టుదలతో నిస్సహాయంగా నిలువ నీడ కూడా లేకుండా స్వామి మందిరం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ స్వామి కృపను పొందిన ధన్యురాలు. మెల్లగా స్వామి కృప వలన ఆ బిడ్డ తన పనులను తాను చేసుకోగలుగుతూ కొంత దూరం కర్రతో నడవగలిగాడు (మరిన్ని వివరాలకు దివ్యలీలలు అనే చిన్నపుస్తకం 7 పేజీ చూడండి).


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధర్గాస్వామి

సాధారణంగా ఒక మండలం రోజులు శ్రీ స్వామివారి సన్నిధిలో సేవ చేయాలంటేనే చాలా బాధపడిపోయే మనస్తత్వం మానవులది. అంత కాలం ఉండేసరికి శ్రీ స్వామివారు మనకు నయం చేయడు అని తలుస్తారు. కానీ పై రెండు అనుభవాలలో వారు నెలల తరబడి అకుంఠిత విశ్వాసంతో శ్రద్ధతో ప్రదక్షిణలు చేసి శ్రీ స్వామివారి కృపను సాధించిన విధం మనందరికీ గుణపాఠంగా నిలుస్తుంది.


చివరగా అవధూత లీల 267వ పేజీలో శ్రీ సార్ ఇలా చెబుతారు: 'కొందరి విషయంలో స్వామి అనుగ్రహం వెంటనే కలగటం చూస్తాము. అందుకు వారి పూర్వపుణ్యము, శ్రీస్వామి వారితో వారికి గల ఋణానుబంధము ముఖ్యముగా శ్రీ స్వామివారి కృపకు కారణమని తలవాలి'. కనుక "మనకి ఎలాంటి సమస్యలు లేకున్నా, నిస్వార్ధమైన ప్రేమతో శ్రీ స్వామివారిని మనం ఈ జన్మలో సేవిస్తే అది మన భవిష్యత్తులో శ్రీ స్వామివారి కృపను మనకు అనాయాచితంగా ప్రసాదిస్తుంది".


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## భక్తుల అనుభవాలు

ఓం నారాయణ ఆదినారాయణ

**నా పేరు పవన్, బెంగళూరులో ఉంటాను. శ్రీ సుబ్బరామయ్య మాష్టారు తో కలిగిన ఒక దివ్య అనుభవాన్ని మీతో పంచుకుంటున్నాను.**

2017 సంవత్సరంలో నేను పనిచేస్తున్న కంపెనీలో తీవ్రమైన ఒత్తిడి ఉండి నాకు చాలా కష్టంగా ఉండేది. ఆ విషయాన్ని శ్రీ సుబ్బరామయ్య మాస్టర్ తో చెప్పుకున్నాను. శ్రీ సార్ ఏమీ మాట్లాడలేదు, (కరుణతో నా సమస్యను ఆలకించారు). ఆ తర్వాత నేను ఆశ్రమం నుంచి బయటికి వచ్చి అక్కడ ఒక స్వామి భక్తుడితో మాట్లాడాను. ఆ భక్తుడు ఇలా చెప్పాడు - మనం అప్పటికప్పుడు తీర్చమని కోరే కోర్కెలకు శ్రీ సుబ్బరామయ్య సార్ లాంటి జ్ఞానులు ఏమీ సమాధానం చెప్పరు, కానీ మన సమస్య వారికి చెప్పుకోవడం వలన మన ఆవేదన తగ్గి, ఉపశమనం కలుగుతుంది. గురు చరిత్ర

పారాయణ చేస్తూ ఉంటే మనకు ఏది మంచో అది వారే జరిపిస్తారు అని సలహా ఇచ్చారు. ఆ తరువాత ఇంటికి వచ్చి గురుచరిత్ర పారాయణ మొదలుపెట్టాను.


గురు చరిత్ర పారాయణ పూర్తవగానే నాకు నా పాత కంపెనీ నుంచి ఇంటర్వ్యూకి పిలుపు వచ్చింది. బహుశా ఒక పారాయణతో నా కర్మ పూర్తిగా తొలగినట్టు లేదు ఎందుకంటే ఇంటర్వ్యూ బాగా చేసినప్పటికీ ఆఫర్ లెటర్ మాత్రం సీనియర్ మేనేజర్ ఆపివేశారు. శ్రీ సార్ హృదయంలో మరల గురు చరిత్ర పారాయణ చేయమని ప్రేరణ పెట్టారు. రెండోసారి పారాయణ చేస్తున్నప్పుడు ఒక అద్భుతం జరిగింది. ఏడవరోజు, ఇంకా పారాయణ పూర్తకముందే ఒక కంపెనీలో జాయిన్ అవ్వమని పిలుపు వచ్చింది అద్భుతం అని ఎందుకంటున్నానంటే నా అర్హతకి నైపుణ్యానికి సంబంధించిన ఉద్యోగం అక్కడ లేనప్పటికీ నా కోసం ప్రత్యేకంగా ఆ ఉద్యోగాన్ని ఏర్పాటు చేసి నన్ను సెలెక్ట్ చేశారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

నేను ఈ రోజు హాయిగా ఉండి మా అమ్మ, నాన్నని తమ్ముడిని చక్కగా చూసుకోగలుగుతున్నానంటే శ్రీ సుబ్బరామయ్య మాస్టారు గారి మార్గ దర్శనం మరియు శ్రీ భరద్వాజ మాస్టారు రాసిన గురు చరిత్ర. వారి పట్ల నా కృతజ్ఞతను మాటల్లో చెప్పలేను.

అనారోగ్యమైన, ఆర్థిక ఇబ్బందులు అయినా, ఏదైనా కొత్త పనిని ప్రారంభించాలన్నా నేను మొట్టమొదట చేసేది గురు చరిత్ర పారాయణే! నా మిత్రులకి, బంధువులకి ఎవరికైనా నా సలహా మనకి ఏమి కావాలన్నా శ్రీ మాస్టారు వ్రాసిన గురు చరిత్ర పారాయణ చేయమని మాత్రమే!

**నా అనుభవాలను మీతో పంచుకోవాలని వ్రాస్తున్నాను. నా పేరు రవీంద్ర.**


మాది నల్గొండ జిల్లా కోదాడ. నేను 2002 లో MCA చేశాను. సాఫ్ట్వేర్ రెసెషన్ వలన 2 సంవత్సరములు KRR గవర్నమెంట్ కాలేజీ లో కాంట్రాక్టు లెక్చరర్ గా పని చేశాను. 2004 వ సంవత్సరంలో నాకు పెళ్లి తరవాత లెక్చరర్ జాబ్ మానేసి, హైద్రాబాద్ లో సాఫ్ట్వేర్ జాబ్ కోసం ట్రై చేద్దామని వెళ్లడం జరిగింది. మాకు పాప 2005 లో పుట్టింది కానీ జాబ్ మాత్రం


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

దొరకలేదు. 2006 జూన్ వరకు ట్రై చేసినా దొరకలేదు. అప్పుడు నేను మరో ఇద్దరు ఫ్రెండ్స్ తో కలిసి (వాళ్ళు కూడా జాబ్ ట్రై చేస్తున్నారు) బెంగుళూరు వెళ్ళాను. బెంగుళూర్ లో మేము ఒక పేయింగ్ గెస్ట్ హాస్టల్ లో జాయిన్ అయ్యి జాబ్ ట్రైల్స్ స్టార్ట్ చేసాం. మేము వుండే హోటల్ ఓనర్ వాళ్ళు నెల్లూరుకి చెందినవాళ్ళు. ఓనర్ ఫామిలీ తో పాటు వాళ్ళ అమ్మగారు కూడా ఉండేవారు. మమ్మల్ని చాలా బాగా చూసుకునే వాళ్ళు.


ఒకరోజు ఆంటీ మా దగ్గరకు వచ్చి వెంకయ్య స్వామి పుస్తకం ఇచ్చి "బాబు ఈ పుస్తకం చదవండి. మీకు తప్పక మంచి జరుగుతుంది " అని చెప్పారు. ముందుగా నేను ఆ పుస్తకం చదవడం స్టార్ట్ చేశాను. నిజంగా ఎవ్వరు నమ్మరు కానీ నాకు 5 రోజులలో ముంబై సింటెల్ కంపెనీ లో జాబ్ దొరికింది. ఆ తరవాత మా ఇద్దరు ఫ్రెండ్స్ (రమేష్, రవి) కూడా బుక్ చదవడం స్టార్ట్ చేసారు. రమేష్ కి ఒక 10 రోజులలో TeraData కంపెనీ లో రవి కి మరో వారానికి ఇన్ఫోసిస్ లో జాబ్స్ వచ్చాయి. జాబ్ వచ్చిన


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

తరువాత నేను, రమేష్ వెంటనే గొలగమూడి వెళ్లి వెంకయ్య స్వామిని దర్శించుకొని కోదాడ వెళ్ళాం. నిజంగా ఇది ఎవరు నమ్మలేని నిజం.

నేను 2006 సెప్టెంబర్ లో ముంబై లో జాయిన్ అయ్యాను. ఆ తరవాత 2010 లో అమెరికా వెళ్లి మరల వీసా అయిపోవడంతో 2013 లో ఇండియా రావడం జరిగింది. ఇండియా వచ్చిన తరవాత నేను పూణే ఆఫీస్ లో జాయిన్ అయ్యాను. మా పిల్లల్ని హైదరాబాద్ స్కూల్ లో జాయిన్ చేయడం వలన నేను వేరే తెలిసిన వాళ్ళ రూమ్ లో ఉండేవాడిని. వాళ్లు 4 మెంబర్స్ వుండేవాళ్ళు. ఒకడు జాబ్ చేసేవాడు. మిగిలిన ముగ్గురు జాబ్ ట్రై చేస్తూండేవాళ్లు.


ఒకరోజు నేను వాళ్లకు నాకు జరిగిన అనుభవం గురించి, వెంకయ్య స్వామి గురించి చెప్పాను, వాళ్ళు నేను చెప్పింది విని, ఇంటర్నెట్ లో వెంకయ్య స్వామి పుస్తకం డౌన్లోడ్ చేసుకొని చదివారు. నిజంగా ఆశ్చర్యకరంగా వాళ్లకు ఒక నెల రోజులలో మంచి జాబ్స్ దొరికినవి. తరవాత వాళ్లు వాళ్ల కుటుంబాలతో కలిసి వెంకయ్య స్వామిని దర్శించుకున్నాడు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

నేను చెప్పగా విని మా బంధువులలో , అలాగే మా స్నేహితులు చాలామంది వెంకయ్య స్వామి వారి చరిత్ర చదివి, వారు అనుకున్నది జరిగేలాగా స్వామి వారిని కోరుకోవడం, ఆ కోరికలు తీరిన తరువాత వారిని దర్శించుకోవడం జరిగినవి. నేను ఇండియా వచ్చిన ప్రతిసారీ తప్పకుండా స్వామి వారిని దర్శించుకుంటున్నాను.

అంతా మంచి జరగాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థిస్తున్నాము. ప్రతి సంవత్సరం స్వామి వారి అన్నదాన కార్యక్రమానికి రూ॥ 5,116 రూపాయలు చందంగా పంపించుకొంటున్నాను.

జై శ్రీ వెంకయ్య స్వామి

ఓం నారాయణ. ఆదినారాయణ

**సాయి తనకు వివిధ సన్నివేశాలలో శ్రీ మాస్టారు, సుబ్బరామయ్య సార్ ప్రసాదించిన శిక్షణ - అనుగ్రహము ఇలా పంచుకుంటున్నాడు.**


1. పారాయణ - మహాత్ముల దర్శనము : సాయి హైదరాబాదు లో Engineering చదువుకునేటప్పుడు వాళ్ళ అమ్మ గారి సలహా ననుసరించి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ ధగ్గాస్వామి

ఇష్టమైన పదార్ధం వదలి, కాకబలి నివేదన రోజూ ఏమి తినేముందు అయిన చేస్తూ, శ్రీ మాష్టారి చరిత్రలు పారాయణ చేయడము వల్ల శ్రీ నాంపల్లి బాబాగారి దర్శనము - వారి కృప అనుభవాలుగా పొందే భాగ్యం కలిగింది.

2. పారాయణ - సత్సంగము - సార్ పరిచయ సాంగత్యము : మాష్టారి చరిత్రలు పారాయణ, సత్సంగం చేసుకొంటూ ఉండటం వల్లనే శ్రీ సుబ్బరామయ్య సార్ మొదట లెటర్ ల ద్వారా పరిచయము - మార్గదర్శకము, తరువాత కాలాంతరంలో శ్రీ సార్ ప్రత్యక్ష సాన్నిధ్యము లభించాయి.


3. నామ జపము - పరిస్థితి మార్పు: బెంగుళూరు లో చదువుకొనేటప్పుడు ఈ పరిస్థితిలో నైనా ఒక గంట నిలబడి (శ్రద్దగా) నామ జపం చేసే అలవాటు సాయికి. అలా చేసిన చాలా సందర్భాలలో ఎన్నో దివ్యానుభవాలను అనుగ్రహించారు. ఉదాహరణకు ఒకసారి సాయి వాళ్ళ స్నేహితుడు ల్యాబ్ లో ఇంగ్లీష్ సంగీతం అందరికి (సాయికి) డిస్టర్బెన్స్ గా ఉందని ఎంత చెప్పినా వినక పెడుతూనే ఉంటే సాయికి బాధ - కోపం వస్తుంటే సాయినాథునికి ఇలా ఒక గంట నామ స్మరణతో విన్నవించుకొన్న నుండి


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

చిత్రంగా సాయి అడుగకనే అతని మనసులో మార్పు వచ్చి పెట్టడం మాని వేయటము - సద్గురు ప్రార్ధన పరిస్థితుల మార్పు తేగలదన్న అన్నభావం ప్రసాదించడం.

4. నామ జపము - సద్గురు స్వప్నదర్శనము : అదే రీతి మరోసారి సాయి చివటం - సుధీంద్ర బాబు గారి దర్శనమునకు వెళ్లి అక్కడ వర్షంలో నిలబడి సుధీంద్ర బాబు గారి దర్శనము నకై చాలాసేపు ఉన్నా దర్శనం కాక బెంగుళూరు వచ్చాక జ్వరం రావటం. ఈ ట్రీట్మెంట్ అంతా ఆ సద్గురుడే ప్రసాదిస్తున్నారు అన్న అనుభవము కావాలని ఒక గంట నిలబడి నామ స్మరణ చేయగా ఆ రోజు రాత్రి శ్రీ సుధీంద్ర బాబు గారు స్వప్న దర్శనము ఇవ్వటము జరిగింది.


5. నామజపము - సందేశము: అదే రీతి బెంగుళూరు లో ఉద్యోగం చేసేటప్పుడు సాయంత్రం ఆఫీస్ నుండి వచ్చాక ఒకరోజు కళ్ళు తిరిగి unconscious పడిపోవటం, మరల అలా అయితే కష్టం అని సాయి వాళ్ళ అమ్మగారు హైదరాబాద్ వెళ్లి డాక్టర్ కు చూపించుకోవాలి అనుకోవటం జరిగింది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

మరురోజు ఆ ప్రయాణం ముందు ఒక గంట (నిలబడి) నామస్మరణ చేయగా శ్రీ సార్ 15 రోజులకు ముందు "వెళ్ళాక ఎలా వుందో లెటర్ వ్రాయి - అని - ఎలాగో 15 రోజులలో వస్తావు కదా అనటం" గుర్తు వచ్చింది. ఆ రోజు 15 వ రోజు కావటంతో గొలగమూడి వెళ్ళాలి అన్న ప్రేరణ కలిగి వెళ్లి గొలగమూడి లో స్వామి - సార్ సన్నిధిలో ఈ ఇబ్బంది లేక ఆరు నెలల వరకు ఉండటం - తరువాత జాబుకు resign చేసి PhD కు వెళ్ళటం జరిగాయి.

6. గొలగమూడి లో స్వామికి దర్శనం, ప్రదక్షణాలు, నివేదన - సార్ సర్వజ్ఞత్వం తో పలకడం: శ్రీ స్వామికి ప్రదక్షిణలు చేసి ప్రార్థించిన చాలాసార్లు శ్రీ సార్ నుండి సందేశము - ఉరట అందటం జరిగేది. ఉదాహరణకు ఒకసారి ఎగ్జామ్స్ రేపటినుండి ఉన్నాయి. ఆరోగ్యం, చదువు సరిగా లేవు నీదే భారం అని స్వామికి ధుని వద్ద ప్రదక్షిణలు తరువాత నివేదించుకొని వెళ్ళేటప్పటికి అక్కడ చేక్కపని జరుగుతున్నా శ్రీ సార్ "Sir Quite I will Do the Needful ! " అని మూడు సార్లు అన్నారు. ఇట్టి ప్రత్యేక అనుభవాలు ఎన్నో. నా తప్పులు నాకు తెలుపుటకు కూడా సార్ తరచు ప్రదక్షిణలకు పంపేవారు.



శ్రీ షిర్డీ సాయిబాబా




శ్రీ భరద్వాజ మాస్టర్



శ్రీ సుబ్బరామయ్య గారు



శ్రీ వెంకయ్యస్వామి



శ్రీ దత్తాస్వామి

7. సార్ చేయించిన దీక్ష - స్వామి (సార్) స్వప్న సందేశం : నా చాపల్యాలకు ఎన్నో భయాలు ఉన్న సమయంలో, శ్రీ సార్ "గొలగమూడి లో స్వామి చూసుకుంటారు" అని అక్కడ ఏ College లో లెక్చరర్ గా చేరాలి అని నిర్ణయం స్వామిని దీక్ష చేసి అడుగుదామన్నారు. ఒక వారం దీక్ష చేయించారు. స్వామి ఆదేశంతో అక్కడ చేరడం జరిగింది.

8. నియమ పాలన - శ్రీ సార్ సర్వజ్ఞత్వ అనుభవం : శ్రీ సార్ స్వామి చేసిన కఠోర నియమ పాలన గూర్చి తరచూ చెప్పేవారు. శ్రీ సార ఆహార నియమము, గొలగమూడి నివాస నియమము అలానే పాటించేవారు. ఆహార నియమము (స్వపాకం తినడాన్ని) చాలా ప్రోత్సహించేవారు. అనుసరించడంలో ఇబ్బందులను వారి సర్వజ్ఞత్వంతో సవరించడం, సమయానికి వారి సందేశం అందించడం జరిగేవి.


9. సార్ మాట పాటించే ప్రయత్నం - సార్ తోడు : గొలగమూడి కి వచ్చేటప్పుడు బస్సు లో టీవీ (సినిమా) పెడుతున్నారు - చూడకుండా ఉండలేకున్నాను అంటే దుప్పటి ముసుగు తన్ని పడుకుంటే మన నెవరు


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

డిస్ట్రబ్ చేస్తారు అన్నారు. Return వెళ్ళేటప్పుడు అలానే ప్రయతలీనిచి Trivandrum వెళ్లి ఇంక ఇంటి లోకి వెళ్లగనే శ్రీ సార్ కు ఫోన్ చేయగా ఎంతో ప్రేమగా పలకరించి స్వామి కృప తోడుగా ఉండి అనే అనుభవం ఇచ్చారు . కన్నీటితో, బాధతో మనం ఎప్పుడు శ్రీ సార్ కు విన్నవించుకోన్నా - సార్ వెంటనే అవసమైన మార్పు మన లోపల బయట కూడా తీసుకురావటం, వారి తోడు ఉన్న అనుభవం ప్రసాదించడం ఉండేది.


10. పూజ - సద్గురు సన్నిధి: శ్రీ సార్ రోజూ నిర్ణిత కాలానికి పూజ చేసుకోవడానికి ఎంతో ప్రాముఖ్యత ఇచ్చేవారు. ఒక సారి ఫ్రాన్స్ లో ఉన్నప్పుడు పూజ అనంతరం కొత్తగా చేరిన ఆ ఇంటికి ఎవరైనా మహాత్ములు రావాలి అనుకున్నాను. వారి రాకవల్ల పావనము అవుతుంది అని భావం. పూజ ముగిసి లాప్టాప్ ఓపెన్ చేయగానే మొదటి మెయిల్ లో ప్రత్యేకంగా నాకోసం నా భార్య శిరిష - తమ్ముడు శివ సార్ ను రిక్వెస్ట్ చేసి పంపిన శ్రీ సార్ ఫోటో ఉంది. ఆ రీతి శ్రీ సాయి నీవు సప్త సముద్రాల ఆవల ఉన్నా కాపాడుతాను అన్న రితి శ్రీ సార్ రాక తో సద్గురు సన్నిధిని ప్రసాదించారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## సార్ సత్సంగం (భక్తుల డైరీ)

29th May - 30th May


- వైరాగ్యమంటే స్వామి దగ్గర చూడాలి. లడ్డు/మిఠాయి గాని యిస్తే కూరలో వేసే పొడి పెట్టండని కారం కలుపుకుని లడ్డుని తినేవారు.
- అసలు జిహ్వకు రుచి చూపించకూడదు. అసలు స్వామి ఒక ఇంట్లోనే భిక్ష చేసేవారు. వారు ఏమి పెడితే అది మాత్రమే తినేవారు. ఏమి లేకపోతే ఆ రోజు పస్తే! ఒక్కొక్కసారి కారం పెట్టించుకొని తినేవారు.
- స్వామి దగ్గర 4,5 గురు జిహ్వచాపల్యం వల్ల దూరమయ్యారు.
- అసలు స్వామి నియమము ఎక్కడా తినకుండా భిక్ష చేసి తినటమే. మరి అలాంటప్పుడు వారి సేవకులు ఎవరు పిలిస్తే వాళ్ళంటికి వెళ్ళి భోజనం చేయటం ఎంత సమంజసము?
- భరద్వాజ మాస్టర్ గారు బయట భోంచెయ్యాలంటె అన్నింటిని విస్తట్లో వేసినా  వేలితో కొంచెం రుచి చూచి మజ్జిగన్నం మాత్రమే తినేవారు. భార్య తినకుండా తాను తినకూడదు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి


- నామస్మరణ - మహిమ: ఆహారం తినే ముందు 2ని॥ కానీ, 5ని॥ కానీ కనుక నామస్మరణ చేస్తుంటే అది మన పెట్టుబడి అవుతుంది. అది accumulate అయ్యి కేవల శ్రద్ధ కలిగిస్తుంది.
- వెంకయ్య స్వామి రూపంతో అయినా, భరద్వాజ గారి రూపంలో అయినా, నా రూపంతో (సుబ్బరామయ్య గారు) అయినా ఆ all Pervading Spirit అన్నీ చేసేది. అందుకు నేనని ఒప్పుకోకూడదు అన్నారు Sir.
- ఏది నిజం? 4 - 5 సార్లు చదివి బాగా వంట బట్టించుకూలి. ఆ భగవంతుడు అన్నిచోట్ల ఎలా వుంటాడో వంట బట్టించు కోవాలి.
- ధర్మం అంటే ఇచ్చిన పనిని బాగా చెయ్యాలి.
- సేవకుడు రాజుగారి వేషం వేసి రాణి గారిని ఒసేయ్ అని పిలిస్తే ఎలా ఉంటుంది? ఎంత బాగా అనుకరిస్తే అంత బాగా దండన వుంటుంది.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

12-June-2005


- మాయను జయించడం ఎలా? సద్గురుకృపను పొందితే జయించవచ్చు.
- సద్గురువుకు ఇష్టమైన పనులు చేస్తుంటే సద్గురుకృప కలుగుతుంది.
- కోట్లు, అంతస్థులు సంపాదించినా చివరకు బూడిదే అయ్యేది. ధర్మబద్ధంగా జీవించినా బూడిదే అయ్యేది. చివరకు బూడిదే అయ్యేటట్లయితే తాపత్రయం ఎందుకు?
- ఇచ్చిన పనిని ఎవ్వరూ చేయలేనంత క్షుణ్ణంగా చెయ్యాలి.
- దర్గాస్వామి కళ్యాణ మండపం కట్టిస్తున్నారు కాబట్టి రోడ్లు, కళ్యాణ మండపం మధ్య స్థలం కోసం (వృద్ధాశ్రమం) మన ప్రయత్నం చెయ్యాలి అని Venugopal Sir కి చెప్పారు.


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టార్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

## శ్రీ సుబ్బరామయ్య సార్ లెటర్లు

ఓమ్

Dear *Rajakumar*!

పట్టుదల, విశ్వాసము, ఓర్పు ఒకేసారి రావు. **నిత్యం నిద్రకుపక్రమించే ముందు విధిగా ఆనాడు మనం చేసిన కార్యక్రమ మందలి తప్పు, ఒప్పులను సమీక్షించు కోవాలి. ఒక 5 నిముషాలు మనసులో విధిగా గుర్తు తెచ్చుకుని మనం తప్పు చేసిన చోట హృదయపూర్వకంగా తీవ్రంగా సాయినాధునికి క్షమాపణ చెప్పుకుంటూ తిరిగి అలాంటి పొరపాటు జరగకుండా జాగ్రత్త పడే ప్రయత్నం చేస్తూ ఉంటే క్రమంగా అలవడుతుంది.** ఎన్నో జన్మలుగా వచ్చిన సంస్కారాలు గదా! ఇప్పటి మన ప్రయత్నం ఎంత గట్టిగా ఉంటే అంత బాగా ఆయా దుర్గుణాలు పోయి సద్గుణాలు అలవడుతాయి. "వాచా శూరత్వం కాదు, కార్య శూరత్వం చూపు" అని పూజ్యపాదులు మాస్టారు గారు నన్ననేవారు. **భగవంతునికి ఇచ్చిన కాలం మన సొంత పనులకు వాడుకోకుండా ముందుకు సాగండి.**

నమస్తే,

పె.సుబ్బరామయ్య


*********** సద్గురు దేవా శరణం శరణం ***********


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

## 20-06-2001 న సాయి శివకు: ప్రాయశ్చిత్తం ఎలా చేసుకోవాలో సూచిస్తూ

గొలగమూడి

20-06-2001

చిరంజీవి G.సాయిశివ గారికి,

శ్రీ స్వామివారి ఆశీస్సులు సదా ఉండాలని ప్రార్ధిస్తూ పె.సుబ్బరామయ్య వ్రాయడం.

మనసు స్థిమితంగా పూర్వం వలె లేదని వ్రాశావు. Sunday Holiday కదా ఆ రోజు ఒక్క రోజు ద్రవాహారం మాత్రమే తీసుకొని ఉపవాసముండు. పండ్ల రసం, పాలు తీసుకో. మూడు వేళలా solid food తినవద్దు. అలా ఒకే ఒక్కరోజు చేస్తూ సాయిని ప్రార్ధించు. “తెలియక ఏదైనా పొరపాటు చేసి ఉండవచ్చు. నా ఈ ప్రాయశ్చిత్తమునకు కరుణ చూపి నాకు పూర్వపు స్థిమితమైన మనస్సును ప్రసాదించు ప్రభూ! తమరు నాకు అనుగ్రహించిన పనిని క్షుణ్ణంగా చేసే బుద్ధికుశలత ప్రసాదించు తండ్రీ” అని ప్రార్ధించు. సాయి పరమ దయానిధి. నీ ప్రార్ధనకు తప్పక స్పందించి దయ చూపుతాడు. శ్రీ సాయికృప కలుగవలెనని ప్రార్ధిస్తూ..

పె.సుబ్బరామ్మయ్య

# శ్రమతో సేవ - సేవతో కైవల్యం

వ్యవస్థాపకులు: శ్రీ సాయి మాస్టర్ సేవా ట్రస్ట్ ఎడిటర్స్ : VAS ప్రసాద్, గొర్తి సాయి సుబ్రహ్మణ్యం




శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దర్గాస్వామి

**ఏమీ బెంబేలు పడవద్దు. అంతా సాయి దయ. అంతా మన మంచికే చేస్తారు. కొండంతను గోరంతతో తొలగిస్తారు. ఆ విశ్వాసమే మనలను కాపాడుతుంది.**

*********** సద్గురు దేవా శరణం శరణం ***********

## సార్ సత్సంగం

శ్రీ సచ్చిదానంద సద్గురు భగవాన్ శ్రీ వెంకయ్య స్వామి మహారాజ్ కీ జై!

https://youtu.be/hXBjPSgQV08?feature=shared


మానవులందరికీ తృప్తి శాంతి ఆనందము, తృప్తి శాంతి ఆనందము కావాల! ఏమి చేస్తే వస్తుందయ్యా? ఊరికినే అదేమీ బజార్లో అంగడి కాదు! పది రూపాయలు పారేస్తే అరకిలో వంకాయలు తెచ్చుకున్నట్లు కాదు! ఆయన (గురువుగారు) చెప్పిన మాట వింటే.. ఊరికినే ఈ చెవితో విని ఆ చెవితో వదిలేస్తే లాభంలా! వినటము అంటే అక్కడ ఆచరిస్తే అని కూడా అర్థం. ఇది ఆచరించలేకపోతున్నాము ఎట్లా ఆచరించేది? ఆయన కొండ కోనకు అడవి బాట అనే చాప్టర్ లో (పాకలపాటి గురువు చరిత్ర) ఇలా చెపుతారు: నేను చెబుతున్నా నువ్వు వినేది ఎప్పుడో! ఆయనేమో చెప్తూనే ఉన్నాడంట! నువ్వు వినేది ఎప్పుడో! నువ్వు వినేది ఎప్పుడో నాయనా వింటావో వినకుండా పోతావో మా ముఖాన ఊసి అంటాడు. అవన్నీ ఉన్నాయి. స్వామి ఎప్పుడో అంటే వింటావని నమ్మకము ఏముంది. నేను


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి


చెప్తూనే ఉన్న నువ్వు వినేది ఎప్పుడు? ఇప్పుడు అందరూ అదే ఎక్కువమంది ఎవరినైనా కదిలించు చివటం అమ్మ చరిత్ర చదివినాను, పది మాటలు చదివినాను సార్! ఏమి చెప్పింది అమ్మ? ఒక్కటైనా రావచ్చు కదా! అట్లనే ప్రతి మహనీయుడు చరిత్రలో కూడా ఒక్కటి కూడా రాదు బయటకి టపీమని క్వశ్చన్ వేస్తే ఎట్లా సార్ కొంచెం నిదానంగా ప్రిపరేషన్ హాలిడేస్ ఇస్తే వస్తాయి అది. నేను చెప్పేది అట్లా కాదు మీరు ఏ చరిత్ర అయినా చదవండి, ఒక రీడింగ్ చేసిన తర్వాత ఐదు ఇంపార్టెంట్ పాయింట్లు వ్రాసుకోండి లేకపోతే ఆ పేజీల్లో అండర్లైన్ చేసుకొని పేజీ నెంబర్లు ముందర రాసుకోండి. ఫలానా పేజీలో ఉంది మనం గుర్తుంచుకోవాల్సింది వీలున్నప్పుడు అవన్నీ ఎత్తి ఒకచోట వ్రాసుకోండి ఇట్లా కొన్ని మార్లు ఆవర్తాలు జరిగినప్పుడు అసలు ఏమి చెప్తున్నాడు అనేది మనకి బాగా అర్థమవుతుంది. బాగా మనసుకు ఎక్కద్ది. అట్లకాకుండా ఈ కొస నుండి ఆ కోసకు చదివి పడేస్తుంటే ఏ తీరికి రాదు. ముందర అండర్లైన్ చేయాలా తర్వాత ఎత్తి పుస్తకంలో రాయాలా అది! ఇంకా నీకు తోచిన కామెంట్స్ రాసుకో! అట్లా చేస్తూ ఉంటే కొంచెం కాకపోయినా కొంచెం అయినా నిలుస్తుంది. నాకు అసలు నిలవకుండా ఉన్నది, చాలా రోజులు నాకు ఏది నిలవల. ఎందుకో స్ట్రైక్ అయింది నాకు. అవధూతలీల చదువుతూ ఉంటేనే ఇన్ని ఉన్నాయే, ఇన్ని ఒక పక్కకు తెచ్చుకుంటే బాగోదా అని అదే పనిగా


శ్రీ షిర్డీ సాయిబాబా


శ్రీ భరద్వాజ మాస్టర్


శ్రీ సుబ్బరామయ్య గారు


శ్రీ వెంకయ్యస్వామి


శ్రీ దత్తాస్వామి

ఒకతూరి చేస్తే తప్పిపోయినాయి. ఆ తప్పిపోయిన వన్నీ మరలా మరలా మూడుసార్లు నాలుగు సార్లు చేస్తే ఇప్పటికి కూడా ఉన్నాయి. ఇంకా ఎక్కడున్నా తప్పించుకుంటాయి. అలానే ప్రతి పుస్తకం చదివినాను. అంటే దాంట్లో పేజి నెంబర్లు వేసుకుంటాను ముందుగానే తర్వాత ఎత్తి రాసుకోవచ్చులే అని !

గురుదేవ దత్త!!



**సద్గురు శ్రీ సుబ్బరామయ్య మహారాజ్ పాదుకలు**